మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి



# అందరివాడు డా.బి.అర్ అంబేద్కర్

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే
- ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద అభివృద్ధి పనులు
- మహబూబ్ నగర్ విద్యా నిధికి విశేషంగా ఆదరణ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా .బి.అర్.అంబేద్కర్ అందరి వాడని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన, వెనుకబడిన వర్గాల ప్రజలు సమాన స్థాయికి వచ్చేంతవరకు రాజ్యాంగంలో ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించారని ఆయన చెప్పారు. భారత దేశం లో రాజ్యాంగాన్ని ఖురాన్, బైబిల్, భగవత్ గీత లాగా ఆచరిస్తారని, అందుకే మన దేశంలో ఎటువంటి వైషమ్యాలు లేకుండా అన్ని వర్గాలు ఆనందంగా ఉన్నాయంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణం అన్నారు. అధికారంలో ఉన్న నాయకులు గానీ, చట్టాలు అమలు చేసే అధికారులు కానీ, అంబేద్కర్, పూలే గారి స్ఫూర్తిని వాళ్ళ అర్థం చేసుకుంటే మన భారతదేశం అఖండంగా మిగతా దేశాల కంటే గొప్పగా నిలబడుతుంది అని ఆయన అన్నారు. అగ్ర వర్ణాలు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు అందరూ ఈరోజు సుఖసంతోషాలతో భారత దేశంలో ఉండగలుగుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ చూపిన విధానం అని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ లో కేటాయింపులు జరపాలే, ఏ వర్గానికి కేటాయించిన బడ్జెట్ ను ఆ వర్గానికే కేటాయించి వారి అభివృద్ధికి కార్యాచరణ ఉండాలని 100% ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. అందుకే కేవలం కేవలం ఒక్క హన్వాడ మండలంలోనే నాలుగు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి పనులు చేస్తామని, ఎస్టీ సబ్ ప్లాన్ కింద ప్రతి తాండకు కూడా రోడ్డు వేస్తున్నాం అని ఆయన చెప్పారు. వచ్చే సంవత్సరం లోగా కచ్చితంగా మిగిలిన రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. అంబేద్కర్ ని చూస్తే తన చేతిలో ఒక పుస్తకాన్ని చేత పట్టుకున్నారంటే ఈ దేశంలో ప్రతి పేదవాడు చదువుకోవాలని సంకేతం అని, జ్ఞానాన్ని మీరు సంపాదించుకోవాలని, ముందుకు అడుగు వేస్తే ఇక వెనుక అడుగు మీరు వేయరని ఆయన చెప్పారు. చదువుకుంటేనే ఉన్నత శిఖరాలకు



మిగతా 2లో

# నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మోమిన్మొహల్లలో 1.4 కోట్లతో 6లక్షల లీటర్ల ట్యాంక్ ను %దీజ% కాలనీలా 2 కోట్లతో 10లక్షల లీటర్ల ట్యాంక్ ను నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజా చేసి పనులను ప్రారంభించడం జరిగినది. ఎమ్మెల్యే కి నాయకులు, అధికారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలో అమృత్ పథకంలో భాగంగా నూతన వాటర్ ట్యాంక్ లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. గద్వాల పట్టణంలోని ప్రజలకు నీటి సమస్య లేకుండా ఉండే విధంగా 30, 40 సంవత్సరాలు దాకా ఎలాంటి నీటి సమస్య ఉండకుండా ప్రజలకు వేసవి కాలంలో కూడా నీళ్లను లభించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. గద్వాల పట్టణం చుట్టూ మరో మూడు ట్యాంకర్ ను ఏర్పాటు చేయడం కోసం స్థలంలో పరిశీలించడం జరుగుతుంది.వాటిని కూడా త్వరలోనే ట్యాంకు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. భవిష్యత్తులో గద్వాల పట్టణంలో ప్రజలకు ఇలాంటి నీటి సమస్య కరెంటు సమస్య లేకుండా ఉండే విధంగా కృషి చేయడం జరుగుతున్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, జి.వేణుగోపాల్ , మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ శ్రీను, షుకుర్, పూడూరు కృష్ణ, నరహరి గౌడ్, శ్రీమన్నారాయణ, సుధాకర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలి
- క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులు పండించిన వరి ధాన్యం పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని ప్రభుత్వం ఇస్తున్న క్వింటాలుకు 500 రూపాయల బోనస్ లబ్ధి పొందాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు సోమవారం ఉదయం శ్రీనివాసపురం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. రైతులు పండించిన ప్రతి వరి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధర తో కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని అందువల్ల రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపిపి కిచ్చా రెడ్డి, మాజీ ఎంపిపి శంకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బీరప్ప బండారు మహోత్సవం

- పాల్గొన్న ఎంపీ డీకే.అరుణ, ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్ న్యూస్ :** కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ బీర లింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కర్ని గ్రామంలో సోమవారం బీరప్ప బండారు మహోత్సవం ఘనంగా జరిగింది. ఈనెల 12 నుంచి ప్రారంభమైన బీర లింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా కృష్ణానది నుంచి పవిత్ర జలాలను తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీరప్ప భక్తులు బండారు( పసుపు ) చల్లుకొని బండారు మహోత్సవంలో తన్మయత్వం చెందారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణ, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి లు బండారు మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురుమ కులస్తులకు బండారు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తొమ్మిది సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే బీరప్ప బండారు మహోత్సవాన్ని కురుమ కులస్తులు ఇప్పటికీ ఏమాత్రం మరవకుండా ఘనంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. వివిధ పనుల నిమిత్తం సుదూర ప్రాంతాలలో స్థిరపడినప్పటికీ బీరప్ప ఉత్సవాలకు ఒక చోటకు చేరి జనమంతా సంబరంగా జరుపుకోవడం విశేషం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో ముందుకు సాగితేనే ప్రపంచమంతా సుభిక్షంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం జమ్ములమ్మ పూజ, బుధవారం ఎల్లమ్మ బండారు ఉత్సవాలను నిర్వహించనున్నారు.ఈ ఉత్సవాలలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, టిఎస్ టిపిసి మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప, మాజీ ఎంపీపీ బి.కొండయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ ఎంపిటిసి కోళ్ల వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ఎంపిటిసిలు బలరాం రెడ్డి, గాసం చిన్న రంగప్ప, వసంత గౌడ్, నారాయణ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, నిర్వాహకులు నామాల బాలరాజు, వినోద్ కుమార్, గడ్డమీది రవి, పూజారి రంగప్ప, పాండప్ప, చిన్న నరసప్ప, రవికుమార్, పించర్ల రాము, చెవిటి లింగప్ప, గిల్లి నరసింహా, భీమేష్, కటికెలి హనుమంతు, గాజుల మహబూబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాటవరంతండాలో ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కాటవరం తండాలో సోమవారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో సీతారాములు, శివలింగం, ఆంజనేయస్వామి, నవగ్రహ విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను గ్రామస్తులు నిర్వహించారు. విగ్రహాల ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి దేవరకద్ర శాసనసభ్యులు రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన ఏర్పుల శ్రీశైలం మృతి చెందడంతో ఆ కుటుంబానికి బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం కింద 2000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏశమోని శేఖర్ పానుగంటి ఓంకార్ ఎండి గౌస్ తోళ్ల రవి ఏర్పుల శీను సందిమల్ల యాదయ్య మాసయ్య కురుమూర్తి సిద్దిరాజు తదితరులున్నారు.

## బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో




**పాలమూరు మేజర్ న్యూస్:** బహుజన టీచర్స్ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం భార తరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మహబూబ్నగర్ కోడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. బహుజనటీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య,ప్రధాన కార్యదర్శి కడం బాల శంకర్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వర్ధమాన్ బాలపేరు, రాష్ట్ర కార్యదర్శులు ఏం విజయకుమార్, పవన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దబ్బు విజయకుమార్, సత్తయ్య, లక్ష్మీనారాయణ, శ్రీదేవి, సువార్త పాల్గొన్నారు.

## అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**గద్వాల మేజర్ న్యూస్:** ఈ నెల 14 నుండి 20 తేది వరకు నిర్వహించే అగ్నిమపక వారోత్సవలను పురస్కరించుకొని గద్వాల్ డీఎస్పీ మొగులయ్య పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మొగులయ్య అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్ని మాపక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 101 కి కాల్ చెయ్యాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న గద్వాల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వి. అశోక్ ఈ వారోత్సవాలలో ప్రజలు పాల్గొని అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం. రాకేష్, గద్వాల్ ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంకటయ్య, ఎండి. గౌస్ పాషా, ఆనంద్, లక్ష్మన్న నాయుడు, సందీప్, మహేందర్, రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎండి తాజ్(30)అనే వ్యక్తి షాబాద్ కు చెందిన ఐషా అనే యువతిని 3సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.కానీ పెళ్లి అయినా 6నెలలకే ఐషా మరో వ్యక్తినీ పెళ్లి చేసుకొని వెళ్లిపోయింది.అప్పటినుండి తాజ్ ఒంటరిగా ఉంటూ మనస్తాపంతో మద్యానికి బానిసైనాడు,సోమవారం ఉదయం తను ఉంటున్న గదిలో ఫ్యానుకు ఉరివేసుకోగా,అపస్మారకస్థితిలో ఉన్న తాజ్ ను ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించినట్లు.తాజ్ అన్న ఎండి.సాదిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### - శిబిరాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ లో అంబేద్కర్ 134వ జయంతిని పునస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం యువశక్తి ఫౌండేషన్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరు అయ్యి రక్తదాన శిబిరాని ప్రారంభించారు. రక్తదానం చేయడానికి యువకులు పెద్ద మొత్తంలో హాజరవ్వడం చాలా సంతోషమని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. యువశక్తి ఫౌండేషన్ మహేందర్ మాట్లాడుతూ ప్రతినిత్యం ఎంతోమంది గర్భిణీ స్త్రీలు రక్త హీనత కలిగిన వ్యక్తులు, డయాలసిస్, క్యాన్సర్, తల సేమియా, డెంగ్యూలాంటి పేషెంట్లు బ్లడ్ దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు,నవీన్ రెడ్డి, కేతిరెడ్డి, మహేందర్, పరుశరామ్, అంబేద్కర్ యువజన సంఘం యువకులు ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ కోటేశ్వర్ రెడ్డి, నరసింహ స్వామి, సతీష్ కుమార్, అశోక్ గౌడ్, సత్యయ్య పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ జయంతిని జరుపని ప్రభుత్వ కార్యాలయాలు

**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం జరపకుండగా అవమానపరిచారు. తహసిల్దార్, ఐసిడిఎస్ వ్యవసాయశాఖ, గ్రంథాలయము, అంగన్వాడి కేంద్రాలలో, సింగిల్ విండో కార్యాలయం, జిల్లా పరిషత్, మండల పరిషత్, మండల మహిళాసమైక్య, ఉపాధి హామీ కార్యాలయంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర వసతి గృహం, కస్తూర్బా గాంధీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల విద్యాశాఖ, కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని జరుపకుండగా నిర్లక్ష్యం వహిస్తూ మర్చిపోయారా లేదా కావాలని చేయలేదా.. ఈనెల 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ జయంతి ప్రభుత్వ కార్యాలయంలో జరుపలేదు. ప్రభుత్వం అధికారికంగా అంబేద్కర్ జయంతిని చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఎందుకు మర్చిపోయారు అర్థం కావడం లేదు. సెలవు ఇచ్చినంత మాత్రాన జయంతి జరుపకూడదని ఏమైనా ఉందా...? చాలా ప్రభుత్వ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని జరుపలేదు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీలలో అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక ఉప కేంద్రాలు గ్రామపంచాయతీలు తోపాటు అనేక కార్యాలయాలు అంబేద్కర్ జయంతిని జరుపలేదని ఆయా గ్రామాల ప్రజలు మేధావులు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అంబేద్కర్ జయంతి మాత్రం తప్పనిసరిగా జరుపుకోవాలని, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అంబేద్కర్ జయంతిని జరుపని ప్రభుత్వ కార్యాలయం అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**కోస్గి మేజర్ న్యూస్:** యాసంగి వరి కొనుగోలు కేంద్రాన్ని కోస్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తూము భీంరెడ్డి ప్రారంభించారు. సోమవారం సహకార సంఘ కార్యాలయంలో వరి ధాన్య కొనుగోలు ప్రారంభించిన అనంతరం మాట్లాడారు కోస్గి మండలంలో కోస్గి ,సర్జఖాన్ పెట్ గుండుమల్ మండల పరిధిలో రెండు సెంటర్లు బోగారం,గుండుమాల్ గ్రామాలలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతులకు అందుబాటులో వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని,రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు.రైతులు అందుబాటులో ఉన్న కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్,సంఘ ఉపాధ్యక్షులు వేణుగోపాల్, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, రాజేష్, నాగులపల్లి నరేందర్, అన్న కిష్టప్ప, సంఘ డైరెక్టర్లు, సీఈఓపి అంజిలయ్య, కోస్గి మండలం ప్రజా ప్రతినిధులు, ఏఈఓలు, మీడియా మిత్రులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# మారుమ్రోగిన శివనామ స్మరణ : అగ్నిగుండంలో నడిచిన భక్తులు







**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** మండలంలోని చిన్న వడ్డేమాన్ గ్రామ సమీపంలో స్వయంభు గా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఆదివారం రాత్రి వివిధ గ్రామాల భక్త బృందం చే భజన కీర్తనలు, వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు నడుమ నంది కోళ్ల సేవ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.తెల్లవారుజామున ఉపవాస దీక్షలను చేపట్టిన భక్తులు అగ్నిగుండంలో నడిస్తే సకల పాపాలు తొలగుతాయన్న విశ్వాసంతో ఓం నమశ్శివాయ నామస్మరణతో అగ్నిగుండంలో నడిచారు.సమీపంలోని భక్తులందరూ ఒక్కసారిగా ఓం నమశ్శివాయ నామస్మరణతో దేవస్థాన పరిసర ప్రాంతాలు పులకరించాయి.సోమవారం స్వామివారికి మహా రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలను అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మంగళవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరగనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు .ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.

## అందరివాడు డా.బి.ఆర్ అంబేద్కర్

(మొదటిపేజీ తరువాయి)

చేరుకోగలమన్నారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయుటకు అందరి సహకారం తనకు కావాలన్నారు. మీ పిల్లలను మంచిగా చదివించాలని, చదువు కుంటే భవిష్యత్తు బంగారు మాయమవుతుందని ఆయన చెప్పారు. జనవరి నెల లో విద్యా నిధి ఏర్పాటు చేశానని , ప్రతి నెలా తన జీతం నుంచి ఒక లక్ష రూపాయలు విద్యానిధిలో జమ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇప్పటికి 50 లక్షల రూపాయలు విద్యా నిధికి వివిధ రంగాల వ్యక్తుల నుంచి విరాళాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. విద్యా నిధిని పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్ లోనే ఉచితంగా కోచింగ్ ఇస్తున్నామని ఆయన చెప్పారు. ఈ నెల 16 నుంచి తరగతులు ప్రారంభం అవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. మీకు అండగా ఉంటా, మీకు తోడుగా ఉంటా, మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి.రాములు, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వకీల్ భీమయ్య, నర్సింహులు, వెంకటేష్, సామెల్, యాదయ్య, రవికుమార్, చెన్న కేశవులు, శ్రీరాములు, బండారి రాములు, బాలపీరు, రఘునాథ్, చర్ల శ్రీనివాసులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారుల రైతులకు సోమవారం స్ప్రింక్లర్లను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేయలేని పనులని రైతులకు ఈ ప్రభుత్వంలో ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి రైతులు హర్షం వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాలింగం గౌడ్, డిసిసి కార్యదర్శి కోరే రేణయ్య, సింగల్ డైరెక్టర్ బొంత జగన్, పంబలి వెంకటేష్, విజయ్ కుమార్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీవోపై మాదిగ సంఘాల హర్షం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ గజిత్ ఆర్డర్ పై ప్రభుత్వం జారీ చేసిన జీఓను స్వాగతిస్తూ అచ్చంపేట పట్టణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాయకులు అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద విగ్రహానికి పూల పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఒకరినికొకరు మిఠాయిలు పంచుకొని తమ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం దీర్ఘకాలికంగా కొనసాగిన ఉద్యమానికి ఇది తొలి విజయం అని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన శివమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.ఈ విషయాన్ని తుర్కపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తనవంతుగా 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని తన అనుచరుల ద్వారా అందజేశారు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ తుర్కలపల్లి సీనియర్ నాయకులు మండల బిసి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, ఉప సర్పంచ్ బీరయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య, పర్వతాలు , మల్లేష్, పరుశరాములు, గ్రామ యువకులు పరుశరాములు, సురేష్, పరశురాములు తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం.



**రాజాపూర్ మెజర్ న్యూస్ :** ఖానాపూర్ గ్రామనికి చెందిన గుండేటి బాలయ్య(43).బంద్రా లక్ష్మయ్య(52)అనారోగ్యంతో మరణించడం జరిగింది.విరి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఒక్కోక్కరికి 5000 రూపాయలు, మొత్తం 10,000 రూపాయలు ఇద్దరి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## - డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఎస్పీ.



**నారాయణ పేట జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ :** భారత రత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చడమేనని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు. సోమవారం డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అందరికీ న్యాయం చేయాలని అంబేద్కర్ స్పూర్తితో ముందుకు సాగుతున్నారని, ఇటీవలే నిర్వహించిన కుల గణన నిర్వహించారని, అలాగే అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు తాము రాజకీయ పదవులను అనుభవిస్తున్నామని ఆమె చెప్పారు. నియోజక వర్గంలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధి, సమానత్వం కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కులాంతర వివాహం చేసుకున్న ఇద్దరు దంపతులకు ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్లు బెన్ షాలోమ్, సంచిత్ గ్యాంగ్వర్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి, వైస్ చైర్మన్ కొన%శి%గేరి హనుమంతు, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీ ఐ శివ శంకర్, దామర గిద్ద విండో చైర్మన్ ఈదప్ప, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమా పతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్ఓ ఎం. ఏ. రషీద్,జాన్ సుధాకర్, మాజీ మార్కెట్ చైర్మన్లు బండి వేణు గోపాల్, సరాఫ్ నాగరాజు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సలీం, మహేష్, అంబేద్కర్ సంఘ నాయకులు శరణప్ప, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా హైదారాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్పూర్తిదాయకమని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు.మహాశయుని ఆశయాల స్పూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు.డాక్టర్ అంబేద్కర్ గారి పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.బాబాసాహెబ్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని పిలుపునిచ్చారు.

## సలేశ్వరం లింగమయ్య స్వామిని దర్శించుకున్న పేట నాయకులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దక్షిణ అమర్నాథ్ గా పేరుగాంచిన సలేశ్వరం శ్రీ లింగమయ్య స్వామిని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా, నాయకులు నాగిరెడ్డి,రాఘవేంద్ర, అశోక రెడ్డి, వెంకట్ రెడ్డి, వర్ధన్ రెడ్డి తదితరులు రాత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు నల్లమల్ల లోతట్టు ప్రాంతంలోని 1000 అడుగుల లోయలో కొలువైన శ్రీ లింగమయ్య స్వామికి దేశ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ఇవ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులకు పంటలు బాగా పండాలని స్వామి వారిని వేడుకొన్నామని అన్నారు.స్వామి వారిని దర్శించుకొనుటకు పిల్లలు, మహిళలు మరియు వృద్ధులు చాలా చాలా ఇబ్బందులు పడ్డారు కావున భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వు అధికారులు ఫారెస్ట్ ఎంట్రీ టోల్గేట్ చాలా చాలా ఎక్కువగా వసూలు చేయడం వలన భక్తులకు ఇబ్బంది కల్గింది కావున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి సరియైన టోల్ ఫీజు తీసుకొనుటకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులలో ఎలాంటి ఆటంకం లేకుండా పిల్లలను,వృద్ధులు స్వామి వారిని దర్శించుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని కోరారు.

## బాల్యం చాలా గొప్పది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో పదవ తరగతి 2008-2009 బ్యాచ్ కి సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోహన్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ గజిబిజి బతుకులలో ఎవరికి వారు ఉన్న సందర్భంలో కాస్త మానసిక ఆనందం పొందాలని పాత మిత్రులు బాల్య స్నేహితులను కలవాలని జ్ఞాపకాలను పంచుకోవాలని అందరు కలుసుకుని సంతోషాన్ని వ్యక్తపరిచారు. నాటి పరిస్థితులలొ వారు చేసిన అల్లరిని,చిలిపి చేష్టలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని అలింగనంచేసుకున్నారు. నాడు తరగతి గదిలో వారు ఉపాధ్యాయులతో వివిధ సందర్భాలలో చేసిన నాటకీయ పరిణామాలను, క్రీడా ప్రాంగణంలో చేసిన గొడవలను గుర్తు చేసుకొని పొరపాటుకు మన్నించాలి అని వేడుకున్నారు.పాఠశాలలో ఉన్న సందర్భంలో వెళ్ళిన విహార యాత్రలను వెళ్ళిన ప్రాంతలలో జరిగిన విషయాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా బాల్యం చాలా గొప్పదని కాలం ఎప్పటికి తిరిగిరాదని.విద్యార్థులందరు నేడు వివిధ రంగాల్లో అనగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థిరపడిన సంతోషంగా ఉన్నారని తెలిపారు.అంతే కాకుండా తమ బ్యాచులో ఉండే ఏ ఒక్కరికి ఆపద వచ్చినా ఆదుకునేలా తీర్మానం చేసుకున్నారు.దానికి ప్రతి నెల కొంత డబ్బును జమచేయాలని నిర్ణయం తీసుకున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలను తమ పిల్లలతో నిర్వహించారు.ఆ తరువాత పూర్వ విద్యార్థులు కూడా ఆడిపాడడం జరిగింది.ఆ తరువాత తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు శీల్డు మరియు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ మోహన్ రెడ్డి,రఘు పాల్, కృష్ణయ్య, మధు ,నరేందర్, చెన్నప్ప, విద్యార్థులు నరేష్, ప్రశాంత్, శ్రీను, శ్వేత ,శ్రీదేవి, నవిత, భీమన్న, అంజి, అనిల్, మాణిక్యప్ప, శ్రీకాంత్ ,లలిత, పరమేషు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ కందూరి సుధాకర్‌కు విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ కు విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు ఉగాది పురస్కారంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా భారత్ విభూషణ్ అవార్డును హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరుగుతున్న కార్యక్రమంలో నిర్వాహకులు అందజేయనున్నారు.ఆయన శ్రీ ఉమామహేశ్వరం దేవాలయం కమిటీ చైర్మన్‌గా దేవాలయాన్ని ప్రగతి పథంలో నిలిపి నందుకు మరియు వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా విశేష సేవలు అందించినందుకు గాను ఆయనకు అవార్డు దక్కిందని . అవార్డు రావడం పట్ల అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సభ్యులు. శంకర్. లక్ష్మీకాంత్. నరేష్. వెంకటేష్. ప్రకాష్ తదితరులు వర్షం వ్యక్తం చేశారు.

## కరాటే బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించిన ద్వారక సెంట్రల్ స్కూల్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ద్వారక సెంట్రల్ స్కూల్ లో ఆదివారం రోజు కరాటే బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థులు విద్యార్థినీలు 69 మంది కి ఎల్లో గ్రీన్ ఆరెంజ్ మరియు మెరూన్ బ్రోన్ బెల్ట్ లు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డ్రాగన్ షోటోకాన్ కరాటే డు స్పోర్ట్స్ నేషనల్ చీఫ్ షీహాన్ సలాంబిన్ ఉమర్ మరియు ద్వారక స్కూల్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ టీచర్స్ హాస్టల్ వాడెన్స్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులు బెల్టులు అందుకున్నారు అని చీఫ్ ఎగ్జామ్ మిన్నర్ సి అంబ్రేష్ మాస్టర్ తెలిపారు సీనియర్ కరాటే మాస్టర్ టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం కరాటే మాస్టర్లు డి ఎస్ కే డి ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు అశోక్ ధర్మేంద్ర అనిల్ కుమార్ శ్రీనివాసులు నవీన్ బట్టి మాయ తాయప్ప శివకుమార్ అక్షర జయశ్రీ లు పాల్గొన్నారు.

## శబరిపీఠంలో పడిపూజకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విషు పూజ సందర్భంగా నారాయణపేట వల్లంపల్లి గ్రామంలో ఉన్న శబరి పీఠం సన్నిధానంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ జరిగింది. పడిపూజలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించగా, రాజ్ కుమార్ రెడ్డి అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో శబరి పీఠం సన్నిధాన నిర్వాహకులు కాకర్ల భీమయ్య కప్పి స్వామి బాబు మేస్త్రి జింగిటి వెంకటేష్ నరసింహబాలు బొల్లంపల్లి రవి ఫౌండేషన్ సభ్యులు బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, రుద్రారెడ్డి, గోపాల్ గౌడ్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, గోపాల్, నర్సింహనాయుడు, ఎ.నర్సింహులు, లక్ష్మీకాంత్, నందుకుమార్, చామకూర నగేష్, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ నిధులలో 15శాతం ఎస్సీ కార్పొరేషన్కు ఇవ్వాలి : ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ కు వచ్చే ప్రభుత్వ నిధులలో 15 నిధులను ఎస్సీ కార్పొరేషన్‌కు ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమయ్య ఆధ్వర్యంలో దళిత సంఘాల ప్రతినిధులతో కలిసి మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను వారు కలిశారు. ఈ సందర్భంగా ఎం కురుమయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్ తో పాటు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన నిధుల్లో 1/3 వంతు నిధులను ఎస్సీ కార్పొరేషన్ ఇవ్వాలని ఉన్న అధికారులు అమలు చేయడం లేదన్నారు. జడ్పీ, ఎంపీడీవో నిధులతో గ్రామాల్లోని దళిత కాలనీల యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని, చర్మకారు లకు రుణాలు ఇవ్వాలని, దళిత కాలనీలు అభివృద్ధి చేయాలని కోరారు. హన్వాడ మండలంలోని కొన్ని గ్రామాలతో పాటు జిల్లా వ్యాప్తంగా అనేకచోట్ల దళితులను ఆలయాల్లోకి రానివ్వడం లేదని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు కావడం లేదని ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవా తీసుకొని సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు, నాయకులు ఆది విష్ణువర్ధన్, ఎమ్మార్పీఎస్, దళిత క్రిస్టియన్ దండోరా, మాల మహానాడు, జాతీయ మాలల ఐక్యవేదిక, ఆయా సంఘాల నాయకులు బోయపల్లి నరసింహులు, మామిడి సామేలు, చెన్నకేశవులు, కంచమి లక్ష్మణ్, మల్లెపోగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అందరూ సంతోషంగా ఉన్నారు

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - ఇబ్రహింబాద్‌లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ రాజ్యంలో అందరూ సంతోషంగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు హన్వాడ మండలపరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఇండ్లకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని ఆయన స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కోటిగా అమలు చేస్తున్నామని, అందులో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ షాపుల్లో సన్న బియ్యం, పంటలకు గిట్టుబాటు ధర తో పాటు సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇవ్వడంతోపాటు పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఎస్సీ ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు, బిసిలకు 5 లక్షల రూపాయలు నాలుగు విడతలుగా వస్తాయని, మధ్యవర్తిత్వం, దళారులు ఎవ్వరూ ఉండరని ఆయన స్పష్టం చేశారు. పేదల కోసం ఇన్ని మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉండాలని ఆయన సూచించారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, సత్యా రెడ్డి, సురేందర్ రెడ్డి, స్వరూప రెడ్డి, గంగిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చెన్న, వెంకట్ రాములు, టంకర కృష్ణయ్య యాదవ్, నర్సింహులు , శ్రీశైలం యాదవ్, యాదిరెడ్డి, కతల్ శ్రీను, నవనీత, బాలు, వాసు, మాసయ్య, హౌసింగ్ పిడి వైద్యం భాస్కర్, డిఆర్‌డిఎపిడి నర్సింహులు, తహసీల్దార్ కిష్టానాయక్, ఎంపిడిఓ యశోద తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా వాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 04 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. భూతగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానేపరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాం టి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ గారు సూచించారు. బాధి తులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారు లకు ఫోన్ ద్వారా తెలియజే యాలని ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగు తున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## భావితరాలకు స్ఫూర్తి స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం జిల్లా ఎస్పీ : రావుల గిరిధర్

### - జిల్లా పోలీసు కార్యాలయంలో డా "బి ఆర్, అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించిన ఎస్పీ




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** భావితరాలకు డా" అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ డా, బి ఆర్,అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహోన్నత దేశ నాయకుడన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఓటు హక్కు గొప్పతనం, ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. భీంరావ్ రాంజీ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి.దళితుల సామాజిక రాజకీయ హక్కులు,భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు.అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుంబిగించి దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, నరేష్, హిమబిందు, దివ్య, జిల్లాపోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటాన్ని పూలువేసి నివాళులర్పించారు.

## గురు శిశుష్యుల కలయిక



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు 1995 - 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా చాలా రోజుల తర్వాత ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకొని ఉపాధ్యాయులతో ముచ్చటించుకున్నారు తదనంతరం అందరూ కలిసి సంక్షిప్తబోజనంచేసి ఉపాధ్యాయులు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణేష్, బాల్ రెడ్డి, ఖలీద్, వసీమ్, వరలక్ష్మి, కొండన్న, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో 1989-90వ బ్యాచ్‌లో చదువుకున్నా విద్యార్థులు అందరూ పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అధ్యాపకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఇలాంటి సమావేశాన్ని నిర్వహించడం చాలా మంచి పరిణామం అని,35 సంవత్సరాల తర్వాత మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యార్థులు, టీచర్లను ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్ రెడ్,డి సత్తి ,నర్సప్ప,కృష్ణ గౌడ్, సాయిరెడ్డి ,శంభులింగం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేదానికి కృషి చేయాలి : మాజీ ఎంపీ పోతుగంటి రాములు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో బిజెపి బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎంపీ రాష్ట్ర బిజెపి నాయకులు పోతుగంటి రాములు అన్నారు. ఆయన సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. గ్రామాలలో బిజెపిని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు భీమయ్య మండలప్రధానకార్యదర్శులుజగన్మోహన్ రెడ్డి సైదులు ఈశ్వర్ సంతోష్ యాదవ్ సిహెచ్ సైదులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముప్ ఇండియా వేడుకలు.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** చోక్కంపేట్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నరిగే యాదయ్య ఆధ్వర్యంలో భీమ్ రావు అంబేద్కర్ జయంతి ఘనంగా జరిగింది.గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### - అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లు





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్దానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, పలు ప్రజాసంఘాలు నాయకులుపూలమాల వేసి నివాళులు అర్పించారు నాగర్ కర్నూల్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 134వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైజిల్లా కలెక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... స్వాతంత్రం ఫలాలు దేశంలోని ప్రజలందరికీ అందాలన్న దృఢ సంకల్పంతో భారత రాజ్యాంగాన్ని రచించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన మహనీయుడని, దళిత గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేసిన దార్శనికుడిగా అబివర్ణించారు. సమాజం లో సమానత్వం, న్యాయం మరియు స్వేచ్ఛ కోసం అహర్నిశలు ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి, భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావిగా ఆయన భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. స్దానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు అని అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం నాయకుడు మాత్రమే కాదని సమానత్వం మరియు న్యాయం ఆధారంగా సమాజాని సృష్టించాడు అని అవిశ్రాంతంగా కృషి చేసిన దార్శనికుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు మాజీ కౌన్సిలర్ లు కాంగ్రెసు పార్టీ హయాంలో పలుప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం స్థానిక అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి. చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర సంఘ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలని, బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు. బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడనీ, వంద సంవత్సరాల క్రితమే భారత దేశం ఎలా ఉండాలి, చట్టాలు ఏ విధంగా ఉండాలి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. ఎంతోమంది పోరాటాల అనంతరం ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు నుండి తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఒక కమిటీని వేసి వర్గీకరణ పై నేడు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు వనపర్తి పట్టణంలోని నల్ల చెరువుకు అంబేద్కర్ పేరు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడ హరిజన వాడలు, హరిజన పాఠశాలలు అని పేరు లేకుండా వాటిని అంబేద్కర్ వాడలు, పాఠశాలలు అని నామకరణం చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహం గొప్పగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని విద్యలో అందరికీ సమాన, ఉన్నత అవకాశాలు కల్పించేందుకు వనపర్తిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. విశ్రాంత ఐ. ఏ.ఎస్ సూచనల మేరకు ప్రతి ఒక మండలంలో కార్పొరేట్ స్థాయిలో ఒక గొప్ప పాఠశాలను ఏర్పాటు చేసి చుట్టు పక్కల గ్రామాల నుండి విద్యార్థులను తరలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేన రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, మతానికో దేవుడు కాదని, ప్రతి ఒక్కడికి దేవుడని కొనియాడారు. ప్రతి పేదవారికి న్యాయం జరగాలని, సమాన హక్కులు కల్పించాలని అంబేద్కర్ కలలు కన్నాడని అన్నారు. అందుకే ప్రతి ఇంటికి అంబేద్కర్ ఆశయాలను తీసుకువెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ లండన్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్ లో డాక్టరేట్ పొందిన తొలి భారతీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. పింగళి వెంకయ్య జాతీయ పతాక రూపకల్పన కమిటీలో సభ్యునిగా ఉన్న అంబేద్కర్ జాతీయ పతాకం మధ్యలో అశోక చక్రం ఉండే విధంగా చూడటంలో అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించాడని గుర్తు చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు కనీసం పోస్ట్ గ్రాడ్యూట్ వరకు చదువుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు మరింత అభివృద్ధి సాధించి తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని కోరారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని సూచించారు. అనంతరం కుల సంఘం నాయకులను శాలువాలతో సత్కరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, ఉపాధ్యక్షుడు భోజరాజు, ఈ.డి. ఎస్సీ కార్పొరేషన్ అధికారి మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్, కుల సంఘాల నాయకులు గంధం నాగరాజు, కిరణ్ కుమార్, బోయ వెంకటేష్, రాజారాం, కేశవులు, మహేష్, అక్కమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తులను అడ్డుకోక పోతే భవిష్యత్తు అంధకారం

### - ప్రముఖ న్యాయవాది బెక్కం జనార్ధన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి కలిసి కట్టుగా జీవిస్తున్న ప్రజల మధ్య మత విభేదాలు సృష్టించి విచ్చిన్నం చేసే మతోన్మాద శక్తులను అడ్డు కోకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని ప్రముఖ న్యాయవాది బెక్కం జనార్ధన్ అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో తెలంగాణ సాహితి మహబూబ్నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో " భారత రాజ్యాంగం పరిరక్షణ" అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యాంగానికి తూట్లు పొడిచేందుకు కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచం లో అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని కలిసి కట్టుగా పరి రక్షించుకోవాలని కోరారు.అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో మహబూబ్నగర్ జిల్లాకు చెందిన పలువురు కవులు తమ కవితలను వినిపించారు. కవిత గానం చేసిన కవులందరికి నిర్వాహకులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. లుంబిని లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన, జిల్లా అధ్యక్షులు ఖా జా మైనద్దీన్, వాగ్దేవి కళాశాల నిర్వాహకులు విజేత వెంకటరెడ్డి, తెలంగాణ సాహితి గౌరవాధ్యక్షులు ఎస్. జగపతిరావు, కార్యదర్శి కాళిదాసు, ప్రచార కార్యదర్శి ఆర్.ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

## ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ మహాశయుని పుట్టిన రోజు అందరికీ పండగ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి రోజే సామాజిక న్యాయం అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ సంబంధించి ప్రభుత్వం డా. బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని జీవో విడుదల చేయడం పై హర్షం ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుక్కాపురం మహేష్ మాదిగ తమ వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం కోసం తెలుగు నేలపైన సామాజిక ఉద్యమాల రథసారథి, మహాజన సమాజ పరివర్తన కోసం కృషిచేస్తూ ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరగని అనేక పోరాటాలు చేసి వర్గీకరణ ఫలాలు అందించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేస్తూ గెజిట్ విడుదల చేసిన సందర్భంగా ఈ ఫలితం మొత్తం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఉద్యమకారులకు దక్కుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవో విడుదల సందర్భంగా స్వీట్లు పంచుకున్నారు. అనంతరం బాణసంచా కాల్చి సంతోషం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, న్యాయవాది మస్తాన్ ,కొయ్యల శ్రీనివాస్, పోలె రవి, మాచారం విష్ణు, గాలిగూటి సురేష్, శంకర్,గణేష్, విజయ్, అంజి, రాజ్,వెంకటయ్య, మాదిగ దండోరా నేతలు పాల్గొన్నారు.

### బలహీనవర్గాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్
### మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ రచనతో దళిత బలహీన వర్గాల జీవితాల్లో అంబేద్కర్ వెలుగులు నింపాడని అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అడ్డాకుల మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం అధ్యాపక బృందం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ ,జహాన్ మాట్లాడుతూ ,అంబేద్కర్ ఆశయలాను నెరవేర్చాలని కొనియడారు. ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ సుధాకర్ రెడ్డి, కళాశాల సూపర్డెంట్ రవికుమార్, మరియు అధ్యాపక బృందం ఎన్సిసి విద్యార్థులు ఈ జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలి
### అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు బాలస్వామి



**లింగాల,మేజర్ న్యూస్:** దళిత పీడిత బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలకు పునరంకితం కావాలని అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు బాలస్వామి అన్నారు.సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రమైన లింగాలలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు బాలస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి,ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు కేటీ తిరుపతయ్య, ఐఆర్ఎస్ మొగిలి మోహన్, సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగించేందుకు రాజ్యాంగంలో రిజర్వేషన్ తెచ్చారని అన్నారు. ప్రపంచ మేధావులలో ఒకరిగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం వారి సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసి రాబోయే తరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు బాలరాజు ,అరుణ్, అశోక్ ,బాబు, దత్తు సామాజిక కార్యకర్త బాలాజీ, గిరిజన ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు శంకర్ రాథోడ్,మల్లి పరమేష్, వివిధ పార్టీల నాయకులు రాజు, పూజారి వెంకటయ్య, కురువ శ్రీశైలం, శివ ,ఎల్లేష్ ,పోల శ్రీను,వీరాస్వామి,ఉల్లంగొడ్ల రాజు,ముఖ్తర్, ఇందిరమ్మ,మంగమ్మ, విజయలక్ష్మి ,నందిని తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
## సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** దళితుల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబటిపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానమని అన్నారు. కుల నిర్మూలన కోసం ఉద్యమించడమే అందరూ అంబేద్కర్ కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ప్రసాదించిన సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ దక్కాలని సంకల్పంతో మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో సాధించిన ఏబిసిడి రాష్ట్రంలో నేటి నుంచి పూర్తిగా అమలులోకి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య, వివిధ కుల సంఘాలు ,యువజన, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉప్పునుంతల, మామిళ్ళపల్లి, కంసాన్పల్లి, వెల్టూరు, సదగోడు, రాయచోడు గ్రామ పంచాయతీ దగ్గర మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీ సెక్రెటరీలు ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** క్రిస్టియన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్‌లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరగని పోరాటం చేసిన గొప్ప నేత అంబేద్కర్ అని, అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేతగా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం అని అన్నారు. కార్యక్రమ ముఖ్యకార్య నిర్వాహకులు డాక్టర్ ఉస్కిల్ల వెంకట్రాములు మాట్లాడుతూ ,బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కుల సంఘ పెద్దలు మాట్లాడుతూ ఆయన అడుగు జాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలి అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజన్న, మాజీ కో ఆప్షన్ మెంబర్ పల్లె రవి, మహనీయుల శోభయాత్ర వ్యవస్థాపకులు చీఫ్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి పరమేశ్వర్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మహనీయుల శోభాయాత్ర అధ్యక్షులు పాతూరి రమేష్, పడకంటి యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్, కె వినయ్ కుమార్ , పీటర్ బూమ్ పాగ్ జాన్ సుందర్, పాండు, కదిరి ఆంజనేయులు ఇమ్మానుయేల్ ,కిషోర్ , కృష్ణయ్య , రాము నాయక్, శంకర్ నాయక్, జైపాల్ , శ్రీనివాస్ నాయక్, వెంకటేష్ నాయక్, భాస్కర్ నాయక్ కార్యక్రమంలో క్రిస్టియన్ పల్లి వాసులు, పెద్దలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసం కోసం పాటుపడిన మహా నాయకుడు, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ఎప్పటికీ కొనసాగించాలని అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. అడ్డాకుల మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన సందర్భంగా మాట్లాడారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. వక్తలు అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అన్నదాత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఖాజా మైనొద్దీన్ ను ఆదర్శ యువజన సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, డీసీసీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాధిక, మదనాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమన్న యాదవ్, నాయకులు దశరథ్ రెడ్డి, బి.రవీందర్ రెడ్డి, ఆజం, వేదనాథ్, ఇ. బాలన్న తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని,తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో,మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ,నాయకులు ఎండి మహేక్,రమేష్ గౌడ్,శ్రీహరి,కొల్లి నరసింహులు,చిర్ప సత్యం,ఎరుకలి రాము,ముంత నర్సింలు, శివరాములు, బక్క బాలయ్య,బంక వెంకటయ్య,మచ్చేందర్,ఆశన్న, చెన్నయ్య,పోమాల నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ధ్యాగదొడ్డి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయాలు కొనసాగించాలని,ప్రతి పల్లెలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించాలని ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ అధ్యక్షులు పరశురాముడు, గోపాల్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కర్రెన్న, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** సోమవారం పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవన్ లో డాక్టర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీసీ మాట్లాడుతూ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపశిల్పి అని, భారతదేశంలో అందరికీ సమాన అవకాశాలు దక్కాలని శ్రమించారని , రాజ్యాంగ ఫలాలు అందరికి దక్కాలని,కొలంబోయే విశ్వవిద్యాలయంలో చదివిన మొట్టమొదటి భారతీయుడని, మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారని, హిందూకోడ్ బిల్లు కోసము రాజీనామా చేశారని, కార్మిక కర్షక లోకానికి పెద్దదిక్కని, భారతదేశంలో ఉన్న కుల వ్యవస్థ కారణంగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని, అన్ని సమస్యలకు విద్య పరిష్కారమని నమ్మి నిరూపించిన గొప్ప దార్శనికుడు అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు మాట్లాడుతూ ,మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని,డా అంబేద్కర్ అకుంటిత దీక్ష తో రాజ్యాంగం రచించారాని అన్నారు. కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. చంద్రకిరణ్ , పరీక్షలు నియంత్రన అధికారి డాక్టర్ రాజకుమార్ , బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ ,ఎస్సీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి ,ప్రిన్సిపల్స్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి , డాక్టర్ రవికాంత్ , డా కరుణాకర్ రెడ్డి వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు సూపరిండెంట్ రవీందర్, రామేశ్వర్,మనోహర్, బోధనేతర సంఘం అధ్యక్షులు రామ్మోహన్ జి, విద్యార్థి జేఏసీ నాయకుడు బత్తిన రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** డా. బీ.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం పూలమాల వేసి పిఆర్ టియు ఉపాధ్యాయ సంఘం నివాళులు తెలిపారు.కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ యుగంధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్యాంబాబు ప్రధాన కార్యదర్శి రమాకాంత్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భూపతిసింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల బాధ్యులు శివానంద్, మహిపాల్ రెడ్డి, పర్వతాలు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం బీజేపీ ఎల్లప్పుడూ పనిచేస్తుంది -బీజేపీ నేత శాంతికుమార్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీ. ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్క భారతీయుడికి హక్కులు, విధులు కల్గి ఉన్నాయని బీజేపీ రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్ పేర్కొన్నారు. బీ. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మహబూబ్ నగర్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ ,భారతదేశం గర్వించదగ్గ నేత బీ.ఆర్. అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ తన జీవితంలో పదవుల కోసం కాకుండా దేశం కోసం, ఈ సమాజం కోసం పని చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రపంచంలోనే గొప్ప మేధావులలో అంబేద్కర్ ఒకరని, అటువంటి మహోన్నత నేత మన దేశంలో పుట్టడం అదృష్టమని శాంతికుమార్ వివరించారు. బీ. ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. నేటి తరం యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని శాంతికుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెన్న వీరయ్య, ఎస్సి పరిరక్షణ సమితి నాయకులు యంకి రమేష్, ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, నిరంజన్ గౌడ్, కౌకుంట్ల ఆంజనేయులు, నాగరాజు, అవినాష్, రాజశేఖర్, మఠం మయుర్నాథ్, సుధీర్ రెడ్డి, జెట్టం మహేష్, దోమ సాయి కుమార్, వేణు పటేల్, బుట్ట అవినాష్, నర్సింహ, శరత్, శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఘన నివాళులర్పించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు మరియు ఘన నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జి టి శ్యామ్ ,వనపర్తి జిల్లా అధ్యక్షులు సి విశ్వం బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ పరిరక్షణకు, పేద వర్గాల సమస్యలపై వారి హక్కుల కోసమే ఈ సంస్థ అన్నివేళలా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గద్వాల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్ల శైలెన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కల్పించిన హక్కులకై పోరాటం: సిపిఐ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగంలో రాసిన హక్కుల కోసం సిపిఐ పోరాడుతుందని పట్టణ కార్యదర్శి రమేశ్ అన్నారు. వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ఏన్ ఫ్ ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి రమేశ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించినా, ఆచరణలో అమలు కావటం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలు ఇంకా అభివృద్ధిలోకి రాలేదన్నారు. రాజ్యాధికారం కొందరే చలాయిస్తున్నారని, దేశంలో సంపద కొందరి చేతుల్లోనే కేంద్రకృతమై ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం సంపన్నులకే దేశ సంపద దోచిపెడుతోందన్నారు. రాజ్యాంగంలో భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా పేర్కొన్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాల పేరుతో ప్రజల మధ్య మంటలు పెడుతోందన్నారు. వీటన్నింటికీ వ్యతిరేకంగా సిపిఐ పోరాడుతుందన్నారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకుర్మయ్య, జయమ్మ, శిరీష, వెంకటమ్మ, రాంబాబు, జ్యోతి, పెంటయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్ధాం జయంతి వేడుకల సందర్భంగా సంబరాలు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలంలోని కర్వేన గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అరుణ అధ్వర్యంలో సోమవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు.సమాజంలో సామాజిక అసమానతలను తొలగించి,అణగారిన వర్గాలకు సమన్యాయం అందించే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారన్నారు.భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రజాస్వామ్య భారతదేశానికి వన్నెతెచ్చిన అంబేద్కర్ సేవలను యావత్తు ప్రపంచ దేశాలు సైతం కొనయాడబడుతున్నాయని,ఆయన ఆశయాల సాధనకు కృషి చేద్దామన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బాబు నాయక్,సాయిరెడ్డి,శివ రాములు,ఆనంద్,జిపి సిబ్బంది రాజు,అంగన్వాడీ కార్యకర్త,యువకులు,గ్రామస్తులు,చిన్నారులు పాల్గొన్నారు.



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు ఇకార్యక్రమంలోటిడిపి నాయకులు ఓంప్రకాష్ ముదిరాజ్ యాబన్న చౌదరి వద్ది నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ధన్వాడ మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కి నివాళులర్పించడం జరిగింది అంబేద్కర్ ఆశయ సాధన కోసం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పి



పలువురు నాయకులు కొన్ని ఆడడం జరిగింది 60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు ఏనాడు కూడా గౌరవించలేదని చెప్పి భారతీయ జనతా పార్టీ నాయకులు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రయ్య ఉదయభాను గోవర్ధన్ గౌడ్ ఉమేష్ కుమార్ అధ్యక్షుడు శివరాజ్ మాజీ మండలాధ్యక్షుడు మాకం సురేందర్, డాక్టర్ వేణుగోపాల్, మంది పల్లి వెంకటరెడ్డి రాజు సాగర్ కాశయ్య బాలయ్య కడపయ్య కెంచే రవి నాయకులందరూ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చడమే అంబేద్కర్ నిజమైన వారసులు





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అనేక కులాలతో, వివక్షతలతో అంటరానితనంతో నిండి ఉన్న భారతదేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే కుల వ్యవస్థ పోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన విజీవితాంతం పోరాడారని సామాజిక రుగ్మతలపై తిరుగుబాటు చేశారని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి ,బండమీది బల్ రామ్ తెలిపారు అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడమే అంబేద్కర్ కు నిజమైనా వారసులు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కు సోమవారం రోజు పూలమాలవేసి నివాళులర్పించారు భారతదేశ అభివృద్ధికి నోచుకోకపోవడం కుల వ్యవస్థనే కారణమని కుల వ్యవస్థను నిర్మూలించేందుకు నడుం బిగించిన అంబేద్కర్ కు అనేక అవమానాలకు చీదరింపులకు గురయ్యారని అన్నారు కార్మిక వర్గం ఐక్యతకు కులం ఆటంకంగా ఉన్నదని కులాని నిర్మూలించిన నాడే కార్మిక వర్గానికి ఐక్యత కలుగుతుందని తెలిపిన సామాజిక వైతాళికుడని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సాయిలు అశోక్, అనిత వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆశా యూనియన్ అద్వర్యములో నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ సిఐటియు జిల్లా కార్యాలయం లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆశా యూనియన్ జిల్లా అద్యక్షులు బాలమణి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్, భజరంగ దళ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించి ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా గౌరవ సలహా సభ్యులు వి. భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, భజరంగ్ దళ్ జిల్లా సహా సంయోజక్ పసుపుల భీమేష్, మండల సంయోజక్ రామాంజనేయులు, పరశురాం, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు




**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ. శేఖర్ అధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్ని ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేటలో అంబేద్కర్ కు నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. దివ్యాంగుడికి ట్రై సైకిల్ ఇప్పిస్తా: రాజ్ కుమార్ రెడ్డి తనకు తల్లిదండ్రులు ఎవరు లేరని, దివ్యాంగుడినైన తనకు ట్రై సైకిల్ను ఇప్పించాలని భీమ్రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డిని అంబేద్కర్ విగ్రహం వద్ద కలిసి విజ్ఞప్తి చేశాడు. దివ్యాంగుడి సమస్యలను తెలుసుకున్న రాజ్ కుమార్ రెడ్డి అతనికి ట్రై సైకిల్ ను ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, రుద్రారెడ్డి, గోపాల్ గౌడ్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, గోపాల్, నర్సింహనాయుడు, ఎ.నర్సింహులు, లక్ష్మీకాంత్, నందుకుమార్, చామకూర నగేష్, నిర్వాహకులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడుదాం..



**గుండుమాల్ మేజర్ న్యూస్:** బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని గుండుమాల్ తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్,రికార్డ్ అసిస్టెంట్ పాండు రంగయ్య లు అన్నారు.సోమవారం జయంతి సందర్భంగా గుండుమాల్ తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సూచించిన విధానంతో దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో అటెండెర్ బుగ్గయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొని,ఆ మహనీయుడికి పూలమాలలు వేసి ఆయన ఆశయ సాధనలో భాగంగా నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కందెన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని కందెన్ పల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా టిడిపి పార్లమెంటు నియోజకవర్గ హధక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ హధక్ కమిటీ సభ్యులు రాములు యాదవ్ మాజీ ఎంపిటిసి అంజిలప్ప, నరేందర్ ,భీమ్నప్ప, సురేష్ ,రెడ్డి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నాసాగర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది. అంబేద్కర్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి ,భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు ,అని ఒకే మనిషికి ఒకే ఓటు హక్కు కల్పించిన ఆదర్శప్రాయుడు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ సమానత్వం అభ్యున్నతి అభివృద్ధిలో తోడ్పడాలనే ఆశయాలను కొనసాగాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమంలో మెన్స్ రైట్స్ ఫౌండర్ మోహన్ రాజ్ ,శ్రీనివాస్ ,రెడ్డి మధు ,మాదిగ దేవప్ప ,మాదిగ కాశప్ప ,కిష్టప్ప ,నరేష్ ,రామప్ప గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం సాధనే బాబా సాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట గ్రామంలో అంబేద్కర్ 153 వ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు హాజరై పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి మాట్లాడుతూ అంబేద్కర్ ఆయన జీవిత కాలం అంతా అంటరాని తనకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం సాధన కోరకు మహిళ సాధికారత రిజర్వేషన్ లు అమలు కు ఎనలేని కృషి చేశారాని అన్నారు. అంబేద్కర్ కోరుకున్న అంటరాని తనం పోవాలని ఆర్థిక సామాజిక సమానత్వం రావాలన్న రాజ్యాంగం ,పటిష్టంగా అమలు జరగాలని అన్నారు. కార్యక్రమం లో సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు సంజీవ్ గౌడ్,మాజీ సర్పంచు లాలప్ప,నరేందర్ గౌడ్, లాలప్ప,గోవిందు,మహేందర్,ఎం గోవిందు భీంసేన్ గౌడ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు -పేటమాజీ వార్డు కౌన్సిలర్ మహేష్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉట్కూర్ మండలం లోని బాపూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు మహేష్ ఆవిష్కరించారు జిలాల్ పూర్ %ద% బైరంకొండ బం దగొండ గ్రామాలలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో పాల్గొని ప్రసంగించారు జాతర జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ అద్భుతమైన విద్యావేత్త, ఆర్థికవేత్త, న్యాయవాది మరియు రాజనీతిజ్ఞుడు. కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లో ఉన్నత విద్యను అభ్యసించి, డాక్టరేట్ సాధించిన తొలి భారతీయుల్లో ఒకరు. ఆయన రచనలు, ప్రసంగాలు సామాజిక న్యాయం కోసం శక్తివంతమైన ఆయుధాలుగా నిలిచాయి.భారత రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర అసమానం. రాజ్యాంగ రచనా సభలో చైర్మన్గా, భారతదేశానికి స్వాతంత్ర్యం, సమానత్వం, సోదరభావం వంటి ఆదర్శాలపై ఆధారపడిన బలమైన పునాదిని అందించారు. మహిళల హక్కులు, కార్మికుల శ్రేయస్సు, విద్యా సంస్కరణలుప్రతి రంగంలో ఆయన దార్శనికత అపూర్వం.అంబేద్కర్ జీవితం ఒక స్ఫూర్తి. పేదరికం, వివక్షల మధ్య జన్మించి, తన ఆత్మగౌరవం, అసాధారణ పట్టుదలతో ప్రపంచాన్ని ఆలోచింపజేసిన నాయకుడు. బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి, లక్షలాది మందికి సత్యం, అహింస మార్గాన్ని చూపిన గురువు. ఆయన సమాజంలో చీకటిని తొలగించి, ఆశాదీపాన్ని వెలిగించిన దివ్యమైన శక్తి.బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం వ్యక్తి కాదుఆయన ఒక ఉద్యమం, ఒక ఆదర్శం, భారతదేశ గుండెల్లో చిరస్థాయిగా నిలిచే స్ఫూర్తి, ఇంతటి మహనీయుని జయంతికి యువకులు పెద్దలు మహిళలు విద్యావంతులు పాల్గొనాలని ఆయన ఆలోచనను ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బాపూరు జిలాల్ పూర్ బైరం కొండ బంద గొండ గ్రామ ప్రజలతోపాటు అంబేద్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్ జిల్లా జాతర వర్కింగ్ ప్రెసిడెంట్ టి మాధవ్ జాతర జిల్లా కోశాధికారి చంటి జాతర జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నాగమ్మ జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



**కృష్ణ మేజర్ న్యూస్ :** భారతరత్న , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకుని సోమవారం మండలంలోని హిందూపూర్ లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి మండల బిజెపి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ స్థాయిలో చాటడంలో చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్, మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, జనయనంద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటేష్, రాఘవేంద్ర, చెన్నప్ప, సీనియర్ నాయకులు డీకే కృష్ణప్ప, చంద్రశేఖర్, శంకరప్ప, తిమ్మప్ప, అన్వేష్ ,మహేష్, గౌరీ శంకర్, కేశవరెడ్డి ,జనార్ధన్ గౌడ్ ,అశోక్ ,రమేష్ ,చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891ఏప్రిల్ 14వ తేదీన మౌ సెంట్రల్ ప్రావిన్సులో (ఉమ్మడి మహారాష్ట్రలో) జన్మించినారు బ్రిటీష్ ఇండియా ఆయన అసలు పేరు (భీం రావ్ రాంజీ అంబేద్కర్ డా,బాబాసాహెబ్ అంబేద్కర్ పిలుచుకుంటాం) ఒక ప్రముఖ భారతీయన్యాయవాదిగా ,రాజ్యాంగ భారత రాజ్యాంగ రచనకర్తగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా భారతదేశం యొక్క మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి గా, బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి అయినా భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేశారు. సమానత్వమే ధ్యేయంగా అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శప్రాయమని తెలిపారు మన రాజ్యాంగం సృష్టికర్త ఆయన దేశానికీ చేసిన సేవలను కొనియాడారు ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి : సీఐ. టి. శివకుమార్



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రపంచ దేశాలు నేడు డాక్టర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని కొనియాడుతున్నారని సిఐ. టి. శివకుమార్ అన్నారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీలో అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 134వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సిఐ. శివకుమార్, ఎస్సై. బి. సురేష్ లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ. శివకుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాటం చేసిన అంబేద్కర్ యొక్క చరిత్ర గణనీయమని కొనియాడారు. అంబేద్కర్ లేనిదే ప్రపంచ మానవాళికి స్వేచ్ఛ, సమానత్వం ఉండేది కాదని ఆయన పేర్కొన్నారు. ఆశాజ్యోతి, నవభారత నిర్మాత, భారత రాజ్యాంగ నిర్మాత, నవయుగ వైతాళికుడు అంబేద్కర్ యొక్క ఆశయాలకై ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని శివకుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచంలో ప్రజాదరణ పొందిన గొప్ప వ్యక్తి అని, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా అధ్యక్షుడు అమరచింత కె. విజయ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ బి రాజేందర్ సింగ్, నరసింహులు గౌడ్, నాగభూషణం గౌడ్, తిరుమలేష్, దేవరాజ్, భక్తరాజ్, విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా. మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ దగ్గర ఉన్నటూ వంటి అంబేద్కర్ విగ్రహానికి. దేవరకార అంబేద్కర్ సంఘం వారి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు మరియు ఉత్తమ. సేవకులు డాక్టర్ ఉష్కిల్లా వెంకట్ రాములు. అదేవిధంగా మండల అధికారులు తహసిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో శ్రీనివాసులు. మండల ముఖ్య నాయకులు అంబేద్కర్ సంఘం యువకులు పెద్దలు తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు. యువకులు యువ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మరియు చిన్న రాజముర్ పెద్దరాజముర్ కౌకుంట్ల.బసవాయిపల్లి బఅలుసుపల్లి తదితర గ్రామాలలో కూడా ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు.

## మానవత్వం కోరుకున్న మహోన్నతుడు అంబేద్కర్ -రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ. రాములు



**పాలమూరు మేజర్ న్యూస్ :** కుల, మత వైషమ్యాలు లేని సామాజిక న్యాయం, మానవత్వం కోరుకున్న మహోన్నతుడు అంబేద్కర్ అని, ప్రపంచ చరిత్రలతో పాటు భారతదేశ చరిత్ర సంస్కృతిని అధ్యయనం చేసి రాజ్యాంగాన్ని అందించాడని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు అన్నారు. రాజ్యాంగాన్ని, పార్లమెంటును, ప్రజల హక్కులను కాలరాసే మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా టిపిఎస్ కే, ఇద్వా ఆధ్వర్యంలో సోమవారం రెడ్ క్రాస్ భవన్ లో ఏర్పాటు చేసిన మతోన్మాదంపై – అంబేద్కర్ జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్య క్రమ అధ్యక్షులు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వి. పద్మ మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు, అంబేద్కర్ స్ఫూర్తి తో మహిళ లపై జరుగుతున్న హత్యలు, అత్యా చారాలు, దాడులు, అణిచివేతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్య క్రమంలో టీ పీ ఎస్కె జిల్లా కార్య దర్శి వి. కురుమూర్తి, నాయకులు బాల చంద్రుడు, కురుమయ్య, మాడల్ బేసిక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. డీ బాసీత్,సీ ఐ టీ యూ నాయకులు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్ర పటానికి ఘన నివాళ్ళర్పించిన కెవి పేస్ నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కెవిపిఎస్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ దగ్గర అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు, ఎం కురుమయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆయన జీవితాంతం, దేశం కోసం, సామాజిక న్యాయం కోసం, నిర్మల కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. సామాజిక న్యాయం జరగాలంటే భూముల పంచాలని, పరిశ్రమలు జాతీయం చేయాలని, స్త్రీలకు ఆస్తి హక్కు కోసం హిందూ కోడ్ బిల్లు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునేందుకు ఐక్యంగా కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మనోహర్,శీను , భాస్కర్, జహంగీర్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు




**పాలమూరు మేజర్ న్యూస్ :** అంతరాలిలోని సమాజ నిర్మాణం కోసం కలలు గన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో "భారత రాజ్యాంగ పరిరక్షణ ౹ ఉపాధ్యాయుల కర్తవ్యం" అంశంపై ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు సెమినార్ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని, అందరికీ నాణ్యమైన విద్య అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. విద్యా కాసాయికరణ కార్పోరేటీకరణ విధానాలను విడనాడాలని సూచించారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రవికుమార్,ఎన్ వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, నాయకులు హేమంత్ కుమార్, అజయ్, వేణుగోపాల్,క్రిస్టియ నాయక్, జయంతి, అర్చన, శివరాజ్, స్టడీ సర్కిల్ కన్వీనర్ వేణుగోపాల్ వర్మ, పూర్వ జిల్లా అధ్యక్షులు కే రామదాసు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కే గణేష్ కోరారు సోమవారం చిన్నచింత కుంట మండల పరిధిలోని నెల్లికోండి గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్బంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కె గణేష్ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ కులాలకు మతాలకు అంటరాని తనానికి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి దేశంలో ఉన్న అని కులాల ప్రజలకు రాజ్యాంగాని అందించిన మహొనతమైన వ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వారిని స్మరించుకోవడం అంటే వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం నేటి యువతరం కులాలకు మతాలకు అంటరానితనం వ్యతిరేకంగా ముందుండి ఉద్యమించాలని వారి అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘా సభ్యులు డి. వెంకటేష్, బి. నాగేందర్, ఏ. రవి, శ్రీహరి, పి. శ్రీకాంత్, పి.విష్ణువర్ధన్, బి. యాదయ్య,బి. రమేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి, శుష్మ, ఏఎన్ఎం భాగ్యమ్మ,కృష్ణ కుమార్ రెడ్డి, రూతురాజ్ గౌడ్, చిటేన్న, చిన్న వెంకటన్న గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకట్రాములు,సాని, సంతోష్, కిరణ్, ప్రశాంత్, మనోజ్, మద్దు, అనిల్, కార్తీక్, సాయి,అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 134 జయంతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి రెడ్డి ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ హెూమ్ కొంకి వెంకటేష్ కావున అధ్యక్షుడు శివన్న మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి వి రజిని సూచన మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అంబేద్కర్ చేసిన సేవలను స్మరింప చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎద్దుల గోపాల్ బాలస్వామి దేవన్న మాజీ ఉపసర్పంచ్ శివ రాజేష్ గౌడ్ కురుమయ్య ఓంకార్ అంజి రాజశేఖర్ మహేష్ శీను నరేష్ కోదండం తదితరులున్నారు.

## అనగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ -ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి మేజర్ న్యూస్:** అనగారిన వర్గాల వర్గాల ఆశాజ్యోతి, అందరికి ఆదర్శప్రాయుడు బాబా సాహేబ్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం, మంగనూర్ గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారంపూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించి మాట్లాడారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో దేశంలోని ప్రజలంతా సమానంగా జీవించాలనే ఆలోచనతో అంబేద్కర్ రాజ్యాంగ రచన చేపట్టినట్లు తెలిపారు. ప్రపంచ మేధావిగా కీర్తింపబడ్డ ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ చూపిన బాటలో సాగుతుందన్నారు. కొన్ని పార్టీలు దళిత, బహుజన వర్గాలను కేవలం ఓటుబ్యాంకుగా వినియోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ ద్వారా లభించిన హక్కులను పొందడంతో పాటు దేశ సమగ్రత కోసం బాధ్యతలను కూడా అంతే చిత్తశుద్ధితో పాటించి నిజమైన అంబేద్కర్ వారసులుగా నిలువాలని కోరారు. మండల కేంద్రంతో పాటు నంది వడ్డెమాన్, పాలెం, ఖానాపూర్, మంగనూర్, మహాదేవునిపేట, శాయిన్పల్లి, వట్టెం, గుడ్లనర్వ, పోలేపల్లి, గంగారం, కారుకొండ తాండ తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పలువురు నాయకులు, అదికారులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘ నంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రమణ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, నాయకులు వెం కటస్వామి, అమృత్ రెడ్డి, బంగారి పర్వతాలు, గంగనమోని తిరుపతయ్య, విల్సన్, దశరదం, మ్యాకల మాసయ్య, మల్లిఖార్జున్ రెడ్డి, నాగి రెడ్డి, వెం కటయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను వివిధ వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని అంబేద్కర్ పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానమని అన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతో బడుగు బలహీన వర్గాల కు రాజకీయ విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. సామాజిక ఉద్యమకారులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గణేష్ మాజీ సర్పంచ్ గణేష్ రావు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ యాదగిరిరావు మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీద్ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు మీసాల స్వామి సిఐటియు మండల కార్యదర్శి శివరాములు సిపిఎం మండల కార్యదర్శి బాలస్వామి బండపల్లి కృష్ణ ఎల్లా గౌడ్ రాజా రంగారావు హరినాథ్ సురేష్ షేర్ ఖాన్ పురుగుల యాదయ్య మల్లేష్ బాలస్వామి గౌడ్ సైదులు శివ కుమార్ లక్ష్మయ్య పరమేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం



**గద్వాల మేజర్న్యూస్:** గద్వాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి ని పురస్కరించుకొని పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం సిద్ధించిన అనంతరం భారతదేశమంతా ఉత్సవాలు చూసుకుంటుంటే నా దేశానికి ఒక ప్రత్యేకమైనటువంటి రాజ్యాంగం కావాలని ఆలోచించినటువంటి గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రస్తుత కాలంలో యువత అందరూ కూడా భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి మేలు చేసే విధంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి,ఎక్బోటే రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి,జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు టి. క్రిష్ణ వేణి, ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, మహిళ మోర్చా నాయకురాలు భారతి,బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ గుర్రం నరసింహులు,డబ్బిలేటి నరసింహ, పాండు, శ్యామ్ రావ్,తరుణ్ ,గీత రెడ్డి, అసిఫ్,రమేష్, వాసు,వెంకటేష్, శంకర్ తిమ్మన్న,చెను గోని పల్లి శ్రీనివాసులు,రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను వివిధ వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని అంబేద్కర్ పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానమని అన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతో బడుగు బలహీన వర్గాల కు రాజకీయ విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. సామాజిక ఉద్యమకారులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గణేష్ మాజీ సర్పంచ్ గణేష్ రావు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ యాదగిరిరావు మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీద్ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు మీసాల స్వామి సిఐటియు మండల కార్యదర్శి శివరాములు సిపిఎం మండల కార్యదర్శి బాలస్వామి బండపల్లి కృష్ణ ఎల్లా గౌడ్ రాజా రంగారావు హరినాథ్ సురేష్ షేర్ ఖాన్ పురుగుల యాదయ్య మల్లేష్ బాలస్వామి గౌడ్ సైదులు శివ కుమార్ లక్ష్మయ్య పరమేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి



**కృష్ణ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మండల పరిధిలోని హిందూపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్ అని ఆయన సూచించిన విధానంతో దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సేవలను కొనియాడారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్,రవి పాల్గొన్నారు.

## కానుకుర్తిలో.. ముఖ్య అతిథిగా హాజరైన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దామరగిద్ద మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీటీసి బసవరాజు, నిర్వాహకులు అశోక్, మోహిన్, శ్రావణ్, నరేష్ గౌడ్, ఆశప్ప, గోపాల్ రెడ్డి, మహేష్, అధిక సంఖ్యలో యువకులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## సామజిక న్యాయం సాధనే బాబా సాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు హాజరై పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడుతూ అంబేద్కర్ ఆయన జీవిత కాలం అంతా అంటరాని తనంకు వ్యతిరేకంగా సామజిక న్యాయం సాధన కొరకు మహిళ సాధికారత రిజర్వేషన్‌లు అమలుకు ఎనలేని కృషి చేశారాని అన్నారు. అంబేద్కర్ కోరుకున్న అంటరాని తనం పోవాలని ఆర్థిక సామజిక సమానత్వం రావాలన్న రాజ్యాంగం ,పటిష్టంగా అమలు జరగాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు సంజీవ్ గౌడ్, మాజీ సర్పంచు లాలప్ప, నరేందర్ గౌడ్, లాలప్ప, గోవిందు, మహేందర్, ఎం గోవిందు భీంసేన్ గౌడ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విధానాలను ముందుకు తీసుకెళ్లాలి



**కోస్గి మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఆశయాలను,విధానాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకులు గౌరగాళ్ల కృష్ణ అన్నారు.సోమవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని బలభద్రయపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించుకున్నారు. గౌరగళ్ళ కృష్ణ మాట్లాడుతూ సమాజం లో అందరికి హక్కులు కల్పిస్తూ రాజ్యాంగ రచన చేసిన మహానియుడన్నారు.దేశం ఆర్థికంగా ముందుకు రావాలి అంటే చదువుతోనే సాధ్యమని నమ్మిన అంబేద్కర్ అందుకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యను చేరువ చేసిన దార్శనికుడన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలతో నేటి యువత ఆయన మార్గాన్ని అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గౌరగళ్ళ హన్మంతు, అశోక్, నరేందర్, వినోద్, చెన్నప్ప నర్సిములు,మరియు యువకులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కోస్గి మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, నవ్భారత ప్రదాత అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని శివాజీ చౌరస్తాలో అంబేద్కర్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే ప్రజలు జీవిస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో కోస్గి మండల పార్టీ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, నాగులపల్లి నరేందర్,మెత్కు శ్యామ్, సలీం,ఫిరోజ్,బాలేష్,మాస్టర్ శ్రీనివాస్,భాను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్

గద్వాల మేజర్ న్యూస్: అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సరిత తిరుపతయ్య క్యాంపు కార్యాలయం నుండి మహనీయుడు అంబేద్కర్ చిత్రపటాలతో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. మున్సిపల్ మాజీ వైస్



చైర్మన్ గంజిపేట్ శంకర్. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జై భీమ్ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సరిత మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అని అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడన్నారు. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని,ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటు సంబరాలు చేసుకోవడం కాదని ఆయన ఆశయలు సాధించిన రోజే అసలైన సంబరం అని అంబేద్కర్ అంటే ఒక కులానికి సంబంధించిన వాడు కాదని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అట్టడుగు వర్గాల జాతుల కోసం పరితపించిన మహోన్నత వ్యక్తిని సరిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, ఆయా మండలాల సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు, యువజన, విద్యార్థి ,ఆయా స్థాయి అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** మండలంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన సేవలు ప్రశంసనీయమని వారు తెలియజేశారు. అంతకుముందు తాసిల్దార్ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల పాలిట ఆశాజ్యోతి అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి అసమాన తలానే చీకటిని చిల్సి అనగారిన వర్గాల జీవితంలో వెలుగులు వేకువచ్చేందుకు వచ్చిన వేగుచుక్క అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**గద్వాల మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు, డా . బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్న తనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్త గా ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగ%శీ% ను తన ఆద్వర్యంలో రచించి దిశ నిర్దేశం చేశారని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై. మొగిలయ్య, ఏ. ఓ సతీష్ కుమార్, ఆర్. ఐ వెంకటేష్, గద్వాల్ టౌన్,రూరల్ ఎస్సై లు కల్యాణ్ కుమార్, శ్రీకాంత్, డీసీ అర్బీ ఎస్సై రజిత, ఆర్ . ఎస్సై లు రామకృష్ణ, చంద్ర కాంత్, ఐటీ, డీసీ అర్బి , ఎస్బి విభాగాల సిబ్బంది, సాయుధ దళ సిబ్బంది పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనది : జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆ శ య ా ల న ు స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ మ ు ం ద ు క ు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గద్వాల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పోరాటమే అని కలెక్టర్ అన్నారు. విద్యను వ్యక్తిగత అభివృద్ధి, సమాజ మార్పు, సమానత్వం సాధించడంలో కీలకమైన సాధనమని విశ్వసించి, వారి ఇచ్చిన విద్య ప్రాముఖ్యతను మనం కూడా అనుసరించి, సమాజంలో అభివృద్ధి సాధించడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఏఓ నరేందర్, జిల్లా బి. సి.సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు,ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ, జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీపీ ఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో



సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, బొల్లె చంద్రకాంత్, రాజ్ కుమార్,మోహన్ ,ప్రశాంత్ కమర్ అలీ పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో పట్టణం లో ర్యాలీ చేపట్టారు. కార్మికుల అడ్డాలైన ఏనుగొండ, భగీరథ కాలనీ, బోయపల్లి గేటు ఏరియాలో అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎర్ర నరసింహులు, మున్సిపల్ యూనియన్ నాయకులు బాలరాజు, ఆశన్న, యాదయ్య, విశ్వనాథం, లక్ష్మి, వెంకటయ్య, మాసయ్య, శివ, చంద్రశేఖర్, నరసమ్మ , వెంకటమ్మ, పాల్గొన్నారు. దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీలో డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాల్లో సీఐటీయూ నాయకులు కిల్లే గోపాల్, ఎన్. కురుమూర్తి,డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్య వేదిక కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి, కడియాల మోహన్, ఉపాధ్యక్షులు వర్ధకాలన్న, రాజకుమార్, నాయకులు ప్రవీణ్, బాలచందర్, యాదయ్య, నగేష్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం




**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం నిర్మాత, దళిత, బలహీన వర్గాల కోసం పాటుపడిన మహా నాయకుడు, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ఎప్పటికీ కొనసాగించాలని జిల్లా దళిత క్రిస్టియన్ అధ్యక్షులు జి జి పౌలు అన్నారు చిన్న చింతకుంట మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. వక్తలు అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. యువకులు డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు అంతకు ముందు ముందు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జి జి పౌలు మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ శ్రీనివాస్ గౌడ్ వజీర్ బాబు గంజి బాలరాజు కమ్మరి శ్రీనివాస్ శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఎస్ శేఖర్, జి. ఫిలోగు.ప్రతాప్ విజయ్ ఎల్ఎం రాజు ఎస్ ఆర్ సంసోన్ చంద్రన్న జైపాల్ చిన్నయ్య సైమాన్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** సోమవారం శ్రీ రంగాపూర్ మండల కేంద్రంలో పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటాపూర్ గ్రామంలో అంబేద్కర్ కాలనీవాసులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ విగ్రహం ముందు చిన్నారులు మహిళలు ఆటపాటలతో, డప్పు సప్పులతో చిందులు వేసి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా శ్రీ రంగాపూర్ మండల ఎస్సి పెడరేషన్ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బీమ్ రావ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఎస్సి పెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ పసుపుల రామకృష్ణ,బీసీ పెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ నాగనమోని చెన్నరాములు,ఎస్సి పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రమేష్, బీసీ పెడరేషన్ వనపర్తి జిల్లా కార్యదర్శి రామన్ గౌడ్, మరియు అన్ని యువజన సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొదట ఎస్సి కాలనీ నుండి మహాత్మా జ్యోతి రావ్ పూలే గారి విగ్రహం వరకు భారీ ర్యాలీగా నృత్యాలతో మరియు మహిళల బొడ్డెమ్మ లతో చిన్నారుల కోలాటాలతో ర్యాలీగా వెళ్లి మహాత్మా జ్యోతి రావ్ పూలే గారి విగ్రహంకు గజమాల అలంకరణ చేయడం జరిగింది. అక్కడి నుండి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ గా బయలుదేరి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం కు గజమాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సి పెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ జె ఆశన్న,శ్రీరంగాపూర్ మండల ఎస్సి పెడరేషన్ కన్వీనర్ జె లక్ష్మణ్, శ్రీరంగాపూర్ మండల బీసీఎఫ్ మహాజన మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఈరపాగ కవిత, శ్రీరంగాపూర్ మండల యూత్ కన్వీనర్ బి సంపత్ కుమార్, జిల్లా నాయకులు జె పర్వతాలు, శ్రీరంగాపూర్ పట్టణ ఎస్సి పెడరేషన్ కన్వీనర్ కే చంద్రయ్య,పట్టణ ఉపాధ్యక్షులు కే రవికుమార్,పట్టణ యూత్ కన్వీనర్ వంశీ దేవ్, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగంవల్లనే చిన్న రాష్ట్రాల ఏర్పాటు:వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కి ఘన నివాళులు.డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస.రమేష్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంవల్లనే హరిజన, గిరిజన మైనార్టీ,బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని,రాజ్యాంగంలో వారు పొందుపరచిన చిన్న రాష్ట్రాల ఏర్పాటు వల్ల అభివృద్ధి సాధ్యం అన్న వారి ఆలోచనకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నివాళులు అర్పించారు.

## అంబేద్కర్‌ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోని యువత ముందుకు సాగాలి

### - పెద్దమందడి రైజింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం - ఎస్పి రావుల గిరిధర్



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** యువత భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతూ దేశ అభివృద్ధికి పాటుపడాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.డా" బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా సోమవారం రోజు పెద్దమందడి మండల కేంద్రంలో రైజింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం రైసింగ్ హాండ్స్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. డా" బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం రోజు పెద్దమందడి మండల కేంద్రంలో రైజింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం రైసింగ్ హాండ్స్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కొరకు,ప్రజల హక్కుల కొరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , ఎంతో కృషి చేసారని కొనియాడారు. ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త అని , అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం స్వేచ్ఛ మరియు సోదర భావం యొక్క విలువలను నిలబెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా ఏర్పాటు చేసిన రైజింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వారిని గ్రామస్తులను, యువతను, ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల నాయకులు, యువకులు, పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అడుగడుగునా అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ -నాగురావు నామాజీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది పార్టీ పెద్దలు నాగురావ్ నామాజి రతంగ పాండు రెడ్డి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది తదుపరి నాగురావ్ నామాజి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని 1952 లోక్ సభ ఎన్నికల్లో నెహ్రూ నేతృత్వంలో కమ్యూనిస్టులతో చేతులు కలిపి అంబేద్కర్ ని ఓడించడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందని అలాగే అంబేద్కర్ ని ఓడించిన ఎస్ ఎస్ కజ్రోల్కర్ కు 1970 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పద్మ భూషణ్ తో సత్కరించిందని తెలిపారు ఇలాగా అనేకసార్లు అంబేద్కర్ ని కాంగ్రెస్ పార్టీ అవమానించిందని ప్రజలు గమనించాలని ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలిపారు, తర్వాత భాజపా నాయకులు కార్యకర్తలచే భారత రాజ్యాంగ పీఠిక ను చదివించి ప్రమాణం చేయించారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆశప్ప నందు నామాజీ విజయ్ కుమార్ మహబూబ అలీ మదన్ రఘువీర్ యాదవ్ టౌన్ బిల్డర్ వెంకటరాములు గోపాల్ యాదవ్ కృష్ణ మిర్చి వెంకటయ్య నగేష్ శ్రీనివాస్ హనుమంతరావు వై రఘు భీమ్ రాజ్ లింగరాజ్ సైదప్ప మొగులప్ప ఉషన్న యాదవ్ చలపతి ప్రభాకర్ మణిశంకర్ తాజుద్దీన్ జమీర్ పాషా విజయ్ నరేందర్ గజానంద్ శివకుమార్ సతీష్ లు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంచి ఆలోచన తోటి పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసుకుంటున్న కుటుంబం ఇంట్లో భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ పట్టణం లోని టిడి గుట్ట లో నివాసం ఉంటున్న చిరు వ్యాపారి నర్సింహులు, పద్మమ్మ ఇంట్లో వారితో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మమ్మ రుచికరమైన వంటకాలు తయారు చేసి, కడుపు నిండా మాకు భోజనం పెట్టారని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏ ఉద్దేశంతో అయితే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందో ఆ ఉద్దేశం మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం పంపిణీ ఉండేదని, దానివలన చాలా మంది వాటిని బయటి వ్యక్తులకు అమ్మి షాపుల్లో సన్న బియ్యం కొనే వారని అలా చేయడం వల్ల పేద కుటుంబాలకు ఆర్థిక భారం కూడా పడేదని ఆయన చెప్పారు. ఇప్పుడు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ వలన ప్రతి కుటుంబానికి సుమారు 1000 రూపాయల నుంచి 1500 రూపాయల వరకు ఆదా అవుతుంది అని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే మా ఇంట్లో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని పద్మమ్మ నర్సింహులు దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న, ప్రశాంత్, నాయకులు నవనీత , చర్ల శ్రీనివాస్, శంకర్ , మొదటి పట్టణ సిఐ అప్పయ్య తదితరులు ఉన్నారు.

## ఈత రాక ముగ్గురి బలి

**మహబూబ్‌నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ మండల పరిధిలోని దివిటిపల్లి డబుల్ బెడ్ రూములకు చెందిన ముగ్గురు సోమవారం మధ్యాహ్నం తమ ఇళ్లకు సమీపంలో ఉన్న పొలంలో ఈత నేర్చుకోవడానికి వెళ్లారు. ముగ్గురికి ఈత రాకపోవడంతో విజయ్, 27 అయ్యప్ప, 17 మహమూద్ 24 అనే వ్యక్తులు నీళ్లలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. అక్కడే ఉన్న కొంతమంది విజయ్ మృతదేహాన్ని బయటకు తీయగా.. మిగతా ఇద్దరి మృతదేహాలు నీటిలోనే ఉండిపోయాయి. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### - గుండూరులో విగ్రహావిష్కరణ, నివాళులర్పించిన పలువురు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో వివిధ కుల సంఘ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, 134 అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా పార్టీల కార్యాలయాలు, వివిధ గ్రామ పంచాయతీలలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, అదేవిధంగా మండల పరిధిలోని గుండూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాటు, మాజీ ఎంపీ రాములు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ జెడ్పిటిసి భరత్ ప్రసాద్, వివిధ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు, అనంతరం పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ అని పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడారు, బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వారు సూచించారు, ఆయన ఆశలను ప్రతి ఒక్కరూ ఆచరణ పెట్టాలని పలువురు నాయకులు పేర్కొన్నారు, అనంతరం కుల సంఘాలు, దళిత సంఘాలు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల గుండా బాబాసాహెబ్ అంబేద్కర్ శోభయాత్ర నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కుల సంఘ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# స్వల్ప కాలంలోనే అద్భుత ప్రగతి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలల్లోనే రాష్ట్రంలో అద్భుత ప్రగతి కనిపిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అడ్డాకుల మండల పరిధిలోని శాఖపూర్ లో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు, సీ,ఆర్, ఆర్ నిధులతో ఎస్సీ కాలనీలో వివిధ అభివృద్ధి పనులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునరుద్ధ పనులు, ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ పనులు, వాల్మీకి, ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ,సీసీ రోడ్లను, హైమాస్ట్ లైట్స్ ను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలల కాలంలోనే ఎన్నడూ లేని విధంగా శాఖాపూర్ గ్రామంలో రూ. 78 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిని పట్టించుకోలేదని , శాఖపూర్ గ్రామంలో బీఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో ఒక డబల్ బెడ్ రూమ్ ఇల్లు గాని, ఒక రేషన్ కార్డు గాని ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ, ఒక్కొక్క హామీని నెరవేరుస్తుందని, త్వరలో శాఖాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపడతామని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం కన్నా విద్యాదానం గొప్పది - ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి

### - దాతలు నిర్మించిన బోధన కేంద్ర భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**బిజినపల్లి మేజర్ న్యూస్:**ఆర్థిక సాయం అందించడం కన్నా విద్యాదానం చేసి ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తోడ్పాటు అందించడం ఎంతో గొప్పకార్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని మంగనూర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన అనంతరం మంగనూర్ విజ్ఞాన వేదిక అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.9 లక్షలతో నిర్మించిన బోధన కేంద్ర భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని చిన్నారులు చదువులో వెనకబాటుకు గురవుతున్నారని గుర్తించి ప్రాథమిక స్థాయిలో బేసిక్స్ నేర్పితే భవిష్యతుల్లో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అలోచించి ఉచితంగా విద్యకేంద్రం ఏర్పాటు చేసి 8 నెలలుగా విద్యాబోధన చేపట్టిన నిర్వహకులను ఆయన అభినందిం చారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే కాకుండా రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించిన తూడి పుల్లా రెడ్డి, రూ.6 లక్షల సాయం అందించిన బొట్క కొండయ్యలను అభినందించారు. ప్రతి గ్రామంలో వీరిని ఆదర్శంగా తీసుకొని పిల్లల బంగారు భవిష్యతుకు బాటలు పర్చాలని సూచించారు. కార్యక్రమంలో మంగనూర్ విజ్ఞాన వేదిక అసోసియేషన్ సభ్యులు గూట వెంకటయ్య, టిశ్రీనివాసులు, గుడ్ల వెంకటయ్య, టిరాములు, శంకర్, వెంకటయ్య, సుధాకర్, తిరుపతయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు ఉన్నారు.




**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :** గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :** బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757